www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

శుక్రవారం
09.10.2026



ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులకు ఊరట

అభ్యంతరాల నమోదుకు ఆన్‌లైన్ అవకాశం


- నియోజకవర్గం మార్పునకు ప్రత్యేక వెసులుబాటు
- ఇతర కారణాలతో తిరస్కరణలపైనా క్లెయిమ్ కేటగిరీ తప్పగా నమోదైనా సవరణ

5లో..



తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ఇళ్లు అందుబాటు గృహ పథకం దరఖాస్తుదారులకు అధికారులు కీలక ఊరట కల్పించారు. దరఖాస్తుల్లో నమోదైన వివరాల సవరణతో పాటు, తిరస్కరణలకు సంబంధించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వీపీ గౌతమ్ వెల్లడించారు. అభ్యర్థులు అధికారిక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తు స్థితిని పరిశీలించుకుని, సరైన ధ్రువపత్రాలతో సవరణలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

కలంజ్యోతి, హైదరాబాద్




మండుతున్న ఎండలు

5లో..

- రుతుపవనాల నిష్క్రమణతో పెరిగిన ఉష్ణోగ్రతలు
- పలుచోట్ల సాధారణం కంటే అధికం
- రానున్న రోజుల్లో తీవ్రత మరింత పైపైకి

తెలంగాణను అక్టోబరు ఎండలు తారెత్తిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ వేగవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటిపూట భానుడి భగభగలు, రాత్రివేళల్లో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు జిల్లాల్లో సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లోనూ పాదరసం వేగంగా పైపైకి కదులుతోంది. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల నుంచి రుతుపవనాలు దాదాపు నిష్క్రమించాయని, రానున్న రోజుల్లో పొడి వాతావరణం వల్ల ఎండల తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

కలంజ్యోతి, హైదరాబాద్



జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు

- ఇరిగేషన్ డీఈ ఫిర్యాదుతో నమోదు
- పంటలు ఎండటంతో గేట్లు ఎత్తిన రైతులు
- ధర్నా చేసిన నేతలపై సైతం కేసుల నమోదు

కలంజ్యోతి, వనపర్తి (అక్టోబర్ 08) : సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్న ఆవేదనతో జూరాల ప్రాజెక్టు కాలువకు బలవంతంగా నీటిని విడుదల చేసిన 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వనపర్తి జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాగునీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు

మిగతా5లో..

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 09.10.2026
2
www.kalamjyothi.com

ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సన్నాహకం



కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 09) : రానున్న వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, ఎన్నికల సన్నద్ధతపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఫారం 18 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియను అర్హులైన పట్టభద్రులకు వివరించి, ప్రతి ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం ఇప్పుడు మళ్ళీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఒక్క అర్హుడైన పట్టభద్రుడు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి..

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల లో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ బాధ్యులకు సూచించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేయాలని, ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి పార్టీ సన్నద్ధతను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునిగాల వెంకట్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నామాల సత్యనారాయణ, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మండల శ్రీనివాస్, రాయిడి దుష్యంత్ రెడ్డి, బుస కృష్ణంరాజు, దొమ్మటి సంతోష్, నాగిశెట్టి ప్రసాద్, శీలం రాంబాబు, గండె చంద్రమౌళి, వాసం కరుణ, కందికొండ సంధ్య, చింతం విజయరాణి, వడ్లకొండ స్వరూప, పెండెం వెంకటేశ్వర్లు, బీరం నాగిరెడ్డి, తాళ్లపల్లి రాంప్రసాద్, కడారి కుమార్, పాలడుగుల రమేష్, గోనెల కరుణాకర్, శరత్, ఎస్కే ఇర్ఫాన్, కమల్, గాదె ఇస్సాక్, సుధాకర్ లాల్, గాలి శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాల్నే సుభాష్, నాయిని వేణు, పల్నాటి సందీప్, సంపంగి సాలయ్య, పైసా ప్రవీణ్, గుండెబోయిన శివకోటి, నాడెం సాంబయ్య రిటైర్డ్ టీచర్, నీరటి రంజిత్, నాగెల్లి అరవింద్, ఎదరబోయిన నవీన్, గారే శ్రీకాంత్, నాగెల్లి శివరాం, తాబేటి రాజేందర్, మండల సంతోష్, పట్టణ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ అక్రమాలను ప్రశ్నించినందుకే అరెస్ట్

- రాజకీయ కక్షసాధింపు చర్యలే కారణం
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- శ్రీశైలం అరెస్ట్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం

కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 08) : దాయాదుల మధ్య జరిగిన వివాదానికి అధికార పార్టీ నేతలు రాజకీయ రంగు పూసి మాజీ జడ్పీటీసీ చిక్కొండ్ర శ్రీశైలంను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు ఆయనపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. కౌన్సిలర్ తిమ్మాజిపేట పాండు, మాజీ ఎంపీటీసీ చీకొండ్ర నాగయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోత్కూరి నాగార్జున, కట్ట వంశీగౌడ్ తదితరులు ఈ మేరకు ఒక ప్రకటనలో స్పందించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నేతలకు ఒక న్యాయం, ప్రతిపక్షాలకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు.

మార్కెట్ కమిటీ అక్రమాలను ప్రశ్నించినందుకే..

మార్కెట్ కమిటీకి సంబంధించిన అక్రమాలు, అవకతవకలను బహిరంగంగా ప్రశ్నిస్తున్నారనే అక్కసుతోనే మాజీ జడ్పీటీసీ శ్రీశైలంపై కక్ష సాధింపు చర్యలకు దిగారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయనపై కేసు నమోదు చేయించి, రాజకీయ ఒత్తిళ్లతో రిమాండ్‌కు తరలించారని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. కేవలం దాయాదుల మధ్య జరిగిన చిన్నపాటి వివాదంలో అర్ధరాత్రి వేళ శ్రీశైలంను హడావుడిగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాల్సిన అత్యవసరం పోలీసులకు ఏమొచ్చిందని నిలదీశారు. సాధారణ వివాదాలపై చూపే అత్యుత్సాహం అధికార పార్టీ నేతల అక్రమాలపై ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు.

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి..

అధికార పార్టీ వ్యక్తులు దాడులకు తెగబడినా చోద్యం చూస్తున్న పోలీసులు, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై మాత్రం అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలంపై నమోదైన కేసును తక్షణమే పునఃపరిశీలించి నిజా నిజాలను వెలుగులోకి తేవాలని, ఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అక్రమ కేసులతో తమ గొంతు నొక్కాలని చూస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, శ్రీశైలం అరెస్ట్ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.





హౌస్ సర్జన్లకు సమాన స్టైఫండ్ ఇవ్వాలి

- పెండింగ్‌లో ఉన్న స్టైఫండ్ విడుదల చేయాలి
- జనవరి నుంచి అందలేదు
- సమస్య పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం
- ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్

కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 08) : హౌస్ సర్జన్ వైద్యులకు సమాన స్థాయిలో స్టైఫండ్ చెల్లించాలని ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. భారత, విదేశీ వైద్యుల మధ్య ఎలాంటి వివక్ష చూపించకుండా జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఇంటర్న్‌షిప్ చేస్తున్న ప్రతి గ్రాడ్యుయేట్ వైద్యుడికి ఒకే రీతిన పారితోషికం అందించాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గురువారం ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సాయి శశాంక్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కార్తీక్ చంద్, కార్యదర్శి డాక్టర్ నితిన్‌రెడ్డి మాట్లాడుతూ, భారతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్లకు కూడా అదే స్థాయిలో వేతనం అందించాలని స్పష్టం చేశారు.

జనవరి నుంచి అందలేదని ఆవేదన..

గత జనవరి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్టైఫండ్ అందలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రూపాయి పారితోషికం లేకుండానే నిరంతరం విధులు నిర్వహిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. భారతీయ వైద్యులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న తమకు కూడా నెలకు రూ.29,792 చొప్పున స్టైఫండ్ చెల్లించి తక్షణమే న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌తో పాటు అన్ని విభాగాల ఓపీ సేవలను 24 గంటల పాటు అందిస్తున్నప్పటికీ, కనీస వేతనం ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం..

ప్రస్తుతానికి రోగుల దృష్ట్యా అత్యవసర క్యాజువాలిటీ సేవలను మాత్రమే కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే దశలవారీగా ఆందోళనను ఉధృతం చేస్తామని వైద్యులు హెచ్చరించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఓపీ, ఇంటెన్సివ్ కేర్ సేవలను నిలిపివేసి, అనంతరం రాష్ట్ర వైద్య సంచాలకుల కార్యాలయం ఎదుట భారీ నిరసన చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీర్, డాక్టర్ హిమాని, డాక్టర్ అక్షిత, డాక్టర్ నవీన్, డాక్టర్ ఉన్నతి, డాక్టర్ నయీం, డాక్టర్ జైపాల్‌రెడ్డి, డాక్టర్ ప్రేమిక, డాక్టర్ ఫిలిప్స్, డాక్టర్ అమన్, డాక్టర్ సంతోష్, డాక్టర్ శివాని, డాక్టర్ నికిత, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో అటవీ అధికారి

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 09) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో కలప డిపో అనుమతి కోసం డబ్బులు తీసుకుంటుండగా సెక్షన్ అధికారి రవీందర్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఖానాపూర్ కు చెందిన వ్యక్తి టింబర్ డిపో మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఐతే ఇందుకు రూ.20 వేలు లంచం ఇవ్వాల్సిందిగా రవీందర్ డిమాండ్ చేశారు. చివరికి రూ. 12 వేలకు ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రూ. 12 వేలు లంచం స్వీకరిస్తుండగా గురువారం రోజున రవీందర్ ను అరెస్టు చేసి కరీంనగర్ కు తరలించారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
3
శుక్రవారం 09.10.2026
www.kalamjyothi.com

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి

- రాత్రి గస్తీని ముమ్మరం చేయాలి
- శివంపేట ఠాణాను తనిఖీ చేసిన ఎస్పీ
- రికార్డులు, పెండింగ్ కేసుల పరిశీలించిన డీవీ శ్రీనివాసరావు



కలంజ్యోతి, శివంపేట (అక్టోబర్ 09) : మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శివంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి విస్తృత తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిపాలనా వ్యవహారాలు, రికార్డుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ (జీడీ), ఎఫ్ఐఆర్ కాపీలు, ముద్దాయిల రిమాండ్ ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూ), సీసీ నంబర్లు రాని కేసులపై ఎస్సై మధుకర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన దర్యాప్తుతో ఫైళ్లను త్వరగా కోర్టుకు సమర్పించాలని ఆదేశించారు. స్టేషన్ సిబ్బంది విధి నిర్వహణ, వర్టికల్స్ అమలు, రిసెప్షన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సర కాలంలో కోర్టుల ద్వారా ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు పడేలా చొరవ చూపిన ఎస్సై మధుకర్ రెడ్డి, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి.. ఠాణాకు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే బాధితులతో సిబ్బంది ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు. మండల పరిధిలోని ప్రధాన కూడళ్లు, గ్రామాలు, అంతర్ జిల్లా సరిహద్దు మార్గాల్లో బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం తిరుగుతూ విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేసి అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాత్రి గస్తీని ముమ్మరం చేయాలి..

పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, సీసీటీవీ నెట్‌వర్క్ (నేను సైతం ప్రాజెక్ట్) విస్తరణకు గ్రామాల్లో ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, గ్రామాల్లో శాంతికి విఘాతం కలిగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని హెచ్చరించారు. పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఆశ్రయించేలా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, యూ నిఫాం నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తూప్రాన్ సీఐ వెంకటరాజుగౌడ్, ఎస్సీ సీఐ సందీప్ రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉష కుటుంబానికి అండగా ఉంటాం

- ఎన్వైసీ రాష్ట్ర అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలు
- జక్కుల ఉష మృతికి మద్దిశెట్టి సంతాపం



కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం (అక్టోబర్ 08) : ప్రముఖ జర్నలిస్టు, సీనియర్ నాయకులు ఖాదర్ బాబా సతీమణి జక్కుల ఉష అకాల మరణం పట్ల ఎన్సీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎన్డీఏ మహాకూటమి, ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉష మరణవార్త తెలిసిన వెంటనే ఆయన వారి నివాసానికి చేరుకుని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టెడు దుఃఖంలో ఉన్న ఖాదర్ బాబాను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జక్కుల ఉష మరణం అత్యంత బాధాకరమని, ఖాదర్ బాబా ప్రజా జీవితంలో, జర్నలిజం ప్రయాణంలో ఆమె ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం కుటుంబానికే కాకుండా జర్నలిస్టు సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

కుటుంబానికి అండగా ఉంటాం..

ఈ తీరని కష్టకాలంలో ఖాదర్ బాబా కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మద్దిశెట్టి సామేలు భరోసా ఇచ్చారు. జక్కుల ఉష ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎన్సీపీ, ఎన్డీఏ మహాకూటమి, ఎన్వైసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని జక్కుల ఉషకు ఘన నివాళులర్పించారు.

సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం

- జిల్లా సంక్షేమ అధికారిణి (డీడబ్ల్యూవో) రాజమణి
- ఘనంగా పోషణ మాసోత్సవ ముగింపు వేడుకలు



కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 08) : తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని జిల్లా సంక్షేమ అధికారిణి (డీడబ్ల్యూవో) రాజమణి పేర్కొన్నారు. చెన్నారావుపేట మండల పరిధిలోని తిమ్మరాయని పహాడ్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ రాధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా ఉన్న కమిటీ సహకారంతో ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో చిరుధాన్యాలు, పెరటి తోటల్లో పండించే తాజా ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు.

సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక సర్పంచ్ ధరావత్ రమేష్ తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలపై అవగాహన పెంచుకుని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఏసీడీపీఓ జ్యోతి, సూపర్వైజర్లు రాధ, పద్మలత, రమ, భాగ్యమ్మ, జయరాణి, నజ్మా, వాసంతి, యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొరై రాధ, బత్తిని శిరీష, చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు ఈ. అరుణకుమారి, సెక్టార్ లీడర్లు కృష్ణవేణి, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు మేరీ రాజ్యం, కవిత, సుగుణ, రమ, మంజుల, రాణి, ఆశా కార్యకర్త అనిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ఆసరా

ఎమ్మెల్యే చొరవతో ఎల్వోసీ మంజూరు

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 09) : నిరుపేదల వైద్య చికిత్సలకు సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తోంది. ఇల్లంతకుంట మండలం వెల్జిపురం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మారెడ్డి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షల విలువైన ఎల్వోసీ మంజూరైంది. అనారోగ్యానికి గురైన లక్ష్మారెడ్డి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సిఫారసు చేయడంతో రూ.2,00,000 విలువైన ఎల్వోసీ మంజూరైంది. ఈ ఆర్థిక సహాయంతో లక్ష్మారెడ్డి వైద్య చికిత్సకు ఊరట లభించనుంది. వైద్య సహాయం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండ వెంకన్న, ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, బాధితుడు కంకణాల లక్ష్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ వైద్య సహాయం అందేలా కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
4
శుక్రవారం 09.10.2026
www.kalamjyothi.com

‘మన ఇసుక.. మన వాహనం’

లక్ష్యం నెరవేరుతోందా?

- ధరల్లో వ్యత్యాసం.. ప్రజలకు భారం
- ట్రాక్టర్ ఇసుకపై రూ.1,000 అదనపు భారం
- టిప్పర్ ఇసుకపై మరో లెక్క
- నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా





కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 08) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి మన ఇసుక.. మన వాహనం విధానాన్ని అమలు చేస్తోంది. యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తూ పారదర్శకంగా, తక్కువ ధరకు ఇసుక అందించాలన్నది ఈ విధానం ఉద్దేశం. అయితే క్షేత్రస్థాయిలో ఇసుక ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విధానంలో నిర్ణయించిన ధరకు, బయట మార్కెట్‌లో చెల్లిస్తున్న ధరకు తేడా ఉంటోందని చెబుతున్నారు. ధరలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, సరఫరాపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టర్ ఇసుకపై రూ.1,000 అదనపు భారం..

మన ఇసుక.. మన వాహనం ద్వారా ఒక ట్రాక్టర్ ఇసుకకు సుమారు రూ.5,000 ఖర్చవుతుండగా, కొన్ని సందర్భాల్లో అదే ఇసుక బయట మార్కెట్‌లో సుమారు రూ.6,000 వరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఒక్క ట్రాక్టర్ లోడ్‌పై సుమారు రూ.1,000 పరకు అదనపు భారం పడుతోందని వినియోగదారులు చెబుతున్నారు. ఇసుక అసలు ధర, రవాణా చార్జీలు, ఇతర ఖర్చులు, తుది విక్రయ ధరపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలను ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఇసుక లభించేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

టిప్పర్ ఇసుకపై మరో లెక్క..

టిప్పర్ ద్వారా ఇసుకను తరలించే విషయంలో నూ ధరలపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఒక టిప్పర్‌లో సుమారు ఐదు ట్రాక్టర్ లోడ్లకు సమానమైన ఇసుక వస్తుందని చెబుతున్నారు. ఇసుక సరఫరా నిలిచిపోవడం లేదా కొరత ఏర్పడిన సందర్భాల్లో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో టిప్పర్ ఇసుకకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ధర పలుకుతోందని చెబుతున్నారు. అయితే ఇందులో ప్రభుత్వ ధర ఎంత, రవాణా, లోడింగ్ తదితర అధికారిక ఖర్చులు ఎంత, వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్న మొత్తం ఎంత అనే అంశాలపై స్పష్టత అవసరమని ప్రజలు కోరుతున్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా..

ఇసుక రవాణాలో నంబర్ ప్లేట్ లేని వాహనాలు లేదా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక రవాణా, నిల్వ, విక్రయానికి సంబంధించిన నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇసుక ధరలు, సరఫరా, రవాణా విషయంలో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వాస్తవాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలకు అందుబాటులో ఉన్న అధికారిక ధరలు, రవాణా ఖర్చులు, బుకింగ్ విధానం, తుది ధర తదితర వివరాలను పారదర్శకంగా వెల్లడిస్తే అనుమానాలకు తావుండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ముగిసిన కాంగ్రెస్ పార్టీ నిరాహార దీక్ష

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 09) : సర్ కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఢిల్లీలో జరిగిన నిరసనల్లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్మల్ లో ఒకరోజు నిరాహార దీక్ష గురువారం చేపట్టారు. నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీ కూచాడి శ్రీహరి రావు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష ప్రారంభమైంది. ఓటు హక్కు సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీహరి రావుకు పళ్ళ రసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు.

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

- నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్
- నూతన గ్రామ కమిటీల ఎన్నిక

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 08) : స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాపయ్యపేట, తిమ్మరాయునిపహాడ్, భోజేర్వు గ్రామాలకు చెందిన నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ బాధ్యులకు వారు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి, రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు, పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

నూతన గ్రామ కమిటీల ఎన్నిక..

పాపయ్యపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మేడి సాయికృష్ణ, ఉపాధ్యక్షుడిగా కాట ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కన్నం విజయ్, మీడియా కోఆర్డినేటర్‌గా మేడి రాకేష్ ఎన్నికయ్యారు. తిమ్మరాయునిపహాడ్ అధ్యక్షుడిగా మహమ్మద్ హుజూర్ పాషా, ఉపాధ్యక్షుడిగా ఎద్దునపెల్లి జయరాజ్, ప్రధాన కార్యదర్శిగా మినుముల నరేష్, మీడియా కోఆర్డినేటర్‌గా మోతే ఈశ్వర్ ఎంపికయ్యారు. అలాగే భోజేర్వు గ్రామ అధ్యక్షుడిగా మాలోతు రమేష్, ఉపాధ్యక్షుడిగా బండి సాంబరాజు, ప్రధాన కార్యదర్శిగా గడ్డాల రాజు, మీడియా కోఆర్డినేటర్‌గా రాధారపు రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకటరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, భోజేర్వు సర్పంచ్ సతీష్, గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, ఏటుకూరి జయరాజ్, పావురాల ఐలయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, రాధారపు భిక్షపతి, వినోద్, అనిల్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ సమస్యలపై రైతుల ఆందోళన

నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 09) : వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రైతులు ఆందోళన, రాస్తారోకో చేపట్టారు. భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘం రైతులు మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడడంతో పాటు లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉంటోందని ఆరోపించారు. దీనివల్ల బోరు మోటార్లు కాలిపోతున్నాయని, వాటి మరమ్మతులు, కొత్త మోటార్ల ఏర్పాటుతో తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పొట్ట దశకు చేరుకున్న వరి పంటకు సకాలంలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని, ఇప్పటికే ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికందకపోతే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల పలు గ్రామాల భారతీయ కిసాన్ సంఘం రైతులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
5
శుక్రవారం 09.10.2026
www.kalamjyothi.com



అమ్మవారి ఆగమనం పోస్టర్ ఆవిష్కరణ

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 08) : నర్సంపేటలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆగమనం పోస్టర్‌ను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవి నవరాత్రులు భక్తి, శక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో పర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణలో యువత ముందుండి ఆధ్యాత్మిక భావనతో పాటు సమాజహిత సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్టోబర్ 9 నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హనుమా నాయక్ కుటుంబానికి పరామర్శ

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 08) : చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్య హనుమా నాయక్ తండ్రి, గ్రామ సర్పంచ్ లావణ్య మామగారు భూక్య మంగ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి మంగ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హనుమా నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య మైబు సింగ్ రాథోడ్, మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్, మండల నాయకులు భూక్య సురేష్, మహేందర్, వెంకన్న, బాలు నాయక్, రాంబాబుతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు దరఖాస్తుదారులకు ఊరట

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 08) : తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ఇళ్లు అందుబాటు గృహ పథకం దరఖాస్తుదారులకు అధికారులు కీలక ఊరట కల్పించారు. దరఖాస్తుల్లో తప్పుగా నమోదైన వివరాలను సవరించుకోవడంతో పాటు, తిరస్కరణకు గురైన దరఖాస్తులకు సంబంధించి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించినట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వీపీ గౌతమ్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు హౌసింగ్ బోర్డు అధికారిక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తు స్థితిని పరిశీలించుకుని, అవసరమైన సవరణలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

నియోజకవర్గం మార్పునకు ప్రత్యేక వెసులుబాటు

దరఖాస్తులో పొరపాటున అసెంబ్లీ నియోజకవర్గం తప్పుగా నమోదైనా, లేదా ఔట్ ఆఫ్ కాన్టిట్యూన్సీ కారణంతో దరఖాస్తు తిరస్కరణకు గురైనా అభ్యర్థులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అటువంటి దరఖాస్తుదారులు తమ సరైన అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుని, దానికి సంబంధించిన ప్రామాణిక నివాస ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో జతచేసి సమర్పించాల్సి ఉంటుంది.

ఇతర కారణాలతో తిరస్కరణలపైనా క్లెయిమ్

అర్హత నిబంధనలు లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల దరఖాస్తులు తిరస్కరణకు గురైన వారు సైతం తమ అభ్యంతరాలను పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చు. తమ వాదనలకు మద్దతుగా విద్యుత్ బిల్లులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ రికార్డులు, ఐజీఆర్ఎస్ వివరాలు వంటి అధికారిక ఆధారాలను జతపరిచి సమర్పించే అవకాశాన్ని అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

కేటగిరీ తప్పుగా నమోదైనా సవరణ

దరఖాస్తు సమర్పించే సమయంలో కేటగిరీ వివరాలు తప్పుగా నమోదై ఉంటే, వాటిని సైతం సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించి సంబంధిత కేటగిరీకి చెందిన అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి మార్పులు చేసుకోవచ్చని సూచించారు.

సరైన ఆధారాలతోనే క్లెయిమ్‌లు చేయాలి

దరఖాస్తుదారులు తప్పుడు సమాచారం ఇవ్వకుండా, కచ్చితమైన వివరాలు, చెల్లుబాటు అయ్యే ఆధార పత్రాలతోనే క్లెయిమ్‌లు దాఖలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. పోర్టల్‌లో అందిన క్లెయిమ్‌లను మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే బోర్డు కాల్ సెంటర్ 040 24603572 నంబరును సంప్రదించాలని తెలిపారు.

మండుతున్న ఎండలు

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 08) : తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పుంజుకుంటోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా అక్టోబర్ నెలలో ఉండే వాతావరణానికి భిన్నంగా ఒక్కసారిగా భానుడు భగ్గుమనడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పలుచోట్ల సాధారణం కంటే అధికం..

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రుతుపవనాల తిరోగమన ప్రభావం వల్లే వాతావరణంలో ఈ ఆకస్మిక మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు.

రానున్న రోజుల్లో తీవ్రత మరింత పైపైకి..

రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమించే అవకాశముందని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు పొడి వాతావరణం నెలకొని, పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.



జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు

మొదటి పేజీ తరువాయి..

రైతులపై చట్టపరంగా కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి గురువారం వెల్లడించారు.

పంటలు ఎండటంతో గేట్లు ఎత్తిన రైతులు..

సాగునీరు విడుదల చేయకపోవడంతో పొలాలు కళ్లెదుటే ఎండిపోతున్నాయని రైతులు గత కొంతకాలంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతో, గత నెల సెప్టెంబర్ 19వ తేదీ సాయంత్రం వారే నేరుగా ప్రాజెక్టు వద్దకు చేరుకుని గేట్లు ఎత్తి కాలువ ద్వారా నీటిని విడుదల చేసుకున్నారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలపై ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించారనే కారణంతో ఇరిగేషన్ డీఈ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ధర్నా చేసిన నేతలపై సైతం కేసులు..

ఇదే వ్యవహారంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులపై కూడా కేసులు నమోదయ్యాయి. జూరాల ప్రాజెక్టు నుంచి రైతులకు తక్షణమే సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21వ తేదీన జమ్మిచేడు వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై సైతం ప్రత్యేకంగా కేసులు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 08) : చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో గురువారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను విద్యార్థులతో కలిసి సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన పూర్వీకుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలకు మన ఘనమైన పండుగల విశిష్టతను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండేమ్ కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, ముదురు పద్మ, నామాల సృజన, కుండె రోజా రాణి, బొజ్జ స్వప్న, దివ్య జ్యోతి, రమాదేవి, ప్రవంతి, జ్యోతి, రజిత, శైలజ, శ్రావణి, రోజా, కాచవరపు సంధ్య, అఖిల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



కలం జ్యోతి
తెలుగు దినపత్రిక



ఇకనుంచి మరోలెక్క..

ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్ పాత్రల్లో అలరించిన బాలీవుడ్ నటి దిశా పటాని, ఇకపై తన నటనలో సరికొత్త ప్రయోగాలు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ చిత్రంతో సినీ ప్రయాణం ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ పదేళ్ల ప్రయాణం తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు పొందడం కంటే విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో నిలవడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు. తెరపై కేవలం అందంగా కనిపించడానికే పరిమితం కాకుండా కథను నడిపించే కీలక పాత్రలు చేయాలని, తనలోని నటనను పూర్తిగా వెలికితీసే విలక్షణ పాత్రల కోసం ఎదురుచూస్తున్నట్లు ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.